నవతెలంగాణ
ఆదిలాబాద్
1
గురువారం | ఫిబ్రవరి 06, 2025 | www.navatelangana.com

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కడెం

మండలంలోని ఉడుంపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి చైతన్యపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ఎంపీవో కవిరాజుకు బుధవారం ఫిర్యాదు చేశారు. పంచాయతీ కార్యదర్శి సక్రమంగా విధులకు హాజరు కావడంలేదని, ప్రతి పనికి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న ఆమెను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్య శేఖర్‌లాల్, కాశవేణి లింగన్న, అంజి శ్రీధర్, రాజ్‌కుమార్, రాకేష్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



డంపింగ్ యార్డ్‌ను తనిఖీ చేసిన ప్రాంతీయ సంచాలకులు

మందమర్రి : మున్సిపాలిటీ పరిధిలోని చెతలపూర్‌లో గల డంపింగ్ యార్డ్‌ను మున్సిపల్ ప్రాంతీయ సంచాలకులు షాహిద్ మసూద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డంపింగ్ యార్డ్‌లో గల బయో మైనింగ్ సైట్‌ను పరిశీలించి బాగా చేశారని సంతృప్తి వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య శాఖ సర్కిల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ డివిజన్, ఆదిలాబాద్ గంగాధర్, బయోమైనింగ్ ఏజన్సీ అధికారులు, మున్సిపల్ కమిషనర్ టి.రాజలింగు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.సుమతి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ వి.శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్ పి.కృష్ణప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ బంగారి శ్రీనివాస్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం.గోపికృష్ణ పాల్గొన్నారు.



పనుల్లో నిర్లక్ష్యం..పర్యవేక్షణ శూన్యం..!

- లోపాల మయంగా జాతీయ రహదారి నిర్మాణం
- పాత రోడ్డుకే గీతలు గీసి..తారు వేస్తున్న వైనం
- దుమ్ము రేగడంతో సంభవిస్తున్న ప్రమాదాలు
- బేల- భోరజ్ రహదారి నిర్మాణం తీరిది

అది తెలంగాణ- మహారాష్ట్రలను కలుపుతున్న జాతీయ రహదారి. ప్రధాన జాతీయ రహదారి-44కు అనుసంధానిస్తున్న బేల - భోరజ్ జాతీయ రహదారి నిర్మాణంలో అనేక లోపాలు కనిపిస్తున్నాయి. పదికాలాల పాటు పదిలంగా ఉండాల్సిన ఈ రహదారి నిర్మాణంలో నిబంధనలకు నీళ్లొదులుతున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇష్టారీతిన చేపడుతున్న పనుల కారణంగా నాణ్యతపై అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే ఉన్న పాత రోడ్డుకు గీతలు గీసి వాటిపైనే తారు వేసేస్తున్నారు. ఫలితంగా ఈ రహదారి నిర్మాణంపై స్థానికులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క పర్యవేక్షణ చేయాల్సిన నేషనల్ హైవే అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలున్నాయి. మరోపక్క రోడ్డుపక్కన ఇప్పటికే ఉన్న వందలాది చెట్లను తొలగించారు. వాటిని ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయించి సొమ్ము చేసుకున్నారనే ఆరోపణలున్నాయి. ఈ రహదారి నిర్మాణంపై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సైతం పట్టించుకోవడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ - మహారాష్ట్ర సరిహద్దులను కలిపేందుకు ప్రభుత్వం బేల మండలం ఉపాస్‌నాలా నుంచి భోరజ్ మండల కేంద్రం వరకు జాతీయ రహదారి 353(బి)నిర్మిస్తోంది. ఈ రెండు రాష్ట్రాల గుండా నాలుగు వరుసల రహదారి నిర్మిస్తే దేశంలోని వివిధ ప్రాంతాలకు రాకపోకలు, రవాణా వ్యవస్థ సులువుగా మారుతుందని భావించింది. ఇందుకు ప్రభుత్వం రూ.369కోట్లను కేటాయించగా..ఈ రహదారిని నిర్మిస్తున్న గుత్తేదారు తక్కువ నిధులతోనే నిర్మాణం చేపడుతామని పనులు దక్కించుకున్నారు. ఉపాస్‌నాల నుంచి భోరజ్ వరకు ఇప్పటికే కొంత దూరం రోడ్డు నిర్మాణం పూర్తికాగా..మిగితా చోట్ల కొనసాగుతోంది. ఈ రహదారి పనుల్లో నిబంధనలు పాటించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మధ్యమధ్యలో నిర్మిస్తున్న బ్రిడ్జిలను పాత వాటినే తవ్వేసి వాటి ద్వారానే నిర్మాణం చేపడుతున్నారు. మరోపక్క పాత రోడ్డును తవ్వేసి కొత్తగా వేయకుండా గీతలు గీసి దానిపైనే తారు వేస్తున్నారు. మరోపక్క గీతలు గీసి రోజుల తరబడి అలాగే ఉంచడం కారణంగా వాహనాలు కుదుపునకు గురై ప్రమాదాలు సంభవిస్తున్నాయి. మధ్యలో రోడ్డుపై మొరం కుప్పలు, గిట్టివేసి వదిలేస్తున్నారు. ఫలితంగా రాత్రి వేళలో సరిగ్గా కనిపించని వంపులుండగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

దుమ్ము రేగడంతో ఇబ్బందులు..!

రహదారి నిర్మాణం చేపడుతున్న క్రమంలో వాహనాలు రాకపోకలు సాగించే క్రమంలో దుమ్ము రేగకుండా నీళ్ల పట్టించాల్సి ఉంటుంది. కానీ అడపాదడప మాత్రమే నీళ్ల పట్టించడం.. కొత్తగా రోడ్డు తవ్వేసిన చోట్ల గిట్టి వేయడం..దానిపై మట్టివేసి అలాగే ఉంచుతున్నారు. దీంతో పెద్ద వాహనాలు వెళ్లిన క్రమంలో దుమ్ము విపరీతంగా రేగడంతో వెనుకాల వస్తున్న వాహనదారుల కండ్లలో పడుతుండటంతో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు మరింత ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు. మరోపక్క రోడ్డు విస్తరణలో భాగంగా పక్కనున్న భారీ చెట్లను పూర్తిగా తొలగించారు. కొన్ని వందలాది భారీ చెట్లను నరికివేయడం..వాటికి ఎక్కడికి తరలించారో ఎవరికీ అంతుచిక్కడం లేదు. నరికేసిన చెట్లను ఇతర ప్రాంతాలకు గుట్టుచప్పుడు కాకుండా తీసుకెళ్లి అమ్మేశారనే ఆరోపణలున్నాయి. వీటికి సంబంధించి ఎవరూ పట్టించుకోకపోవడం లేదనే విమర్శలున్నాయి. రోడ్డు పనులు, నాణ్యత విషయమై సంబంధిత జాతీయ రహదారి ఇంజనీర్ సుభాష్‌ను సంప్రదించేందుకు ప్రయత్నించగా..ఆయన అందుబాటులోకి రాలేదు.







ఇబ్బంది లేకుండా పత్తి కొనుగోలు ప్రారంభించాలి



నవతెలంగాణ-జైపూర్

చెన్నూర్ ఏరియా పరిధి రైతులకు ఇబ్బంది కలగకుండా పత్తి కొనుగోలు ప్రారంభించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం చెన్నూర్ పత్తి మిల్లుతో పాటు కిష్టంపేట్‌లో గల వరలక్ష్మి, ఆది శంకరాచారి, కోటపల్లి మండల కేంద్రంలో గల జీఆర్, పారిపెల్లిలో గల నవదుర్గ మిల్లులను ఆకస్మికంగా సందర్శించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో పత్తిని కొనుగోలు చేయాలని తెలిపారు. క్వింటాల్‌కు రూ.7,521 చొప్పున మద్దతు ధరతో కొనుగోలు చేస్తుండగా రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చే ముందు తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. 9 శాతం తేమ ఉన్నట్లయితే క్వింటాల్‌కు రూ.7,445, తేమ శాతం 10 ఉన్నప్పుడు క్వింటాల్‌కు రూ.7,370, 11 శాతం తేమ ఉంటే రూ.7,295, 12 శాతం తేమ ఉన్న పత్తికి రూ.7,220 చొప్పున చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు 8 శాతం తేమతో కొనుగోలు కేంద్రానికి వచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా సీసీఐ కేంద్రాల్లో పత్తిని విక్రయించాలని సూచించారు.

పతకాలు గెలిచిన పోలీస్ క్రీడాకారులను అభినందించిన ఎస్పీ

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

తెలంగాణ రాష్ట్ర 3వ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్- 2025 కరీంనగర్‌లో జరిగింది. పోటీల్లో పతకాలు గెలిచిన పోలీస్ క్రీడాకారులను ఎస్పీ డా.జి.జానకి షర్మిల అభినందించారు. బాసర జోన్-2 తరఫున నిర్మల్ పోలీస్ క్రీడాకారులు రెండు పతకాలు సాధించారు. ఇంకా అనేక క్రీడల్లో క్వార్టర్ ఫైనల్ దాకా వెళ్లి తమ సత్తా చాటారు. నిర్మల్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా కానిస్టేబుల్ పి.కళ్యాణి ఆర్చరీ 30 మీటర్ల విభాగంలో బంగారు పతకం, ఏఆర్ ముఖ్య కార్యాలయంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ ముత్యం 100 మీటర్ల విభాగంలో కాంస్య పతకం సాధించాడు. ఇలాగే క్రీడల్లో రాణిస్తూ జాతీయ స్థాయికి ఎదగాలని, పోలీస్ క్రీడాకారులకు అన్ని విధాలుగా తోడుంటామని చెప్పారు. క్రీడలతో మానసిక ఒత్తిడి దూరమవుతుందని, అందరూ క్రీడల్ని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామ్ నిరంజన్‌రావు, ఆర్ఎస్ఐ రవికుమార్, పోలీస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

పంచాయతీ మల్టీవర్కర్ కుటుంబాన్ని ఆదుకోవాలి



నవతెలంగాణ-ఇచ్చోడ

ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్న బోరిగామ గ్రామపంచాయతీ మల్టీవర్కర్ బొల్లి రాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న డిమాండ్ చేశారు. రాజు కుటుంబాన్ని స్థానిక సిఐటియు నాయకులతో కలిసి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఆశన్న మాట్లాడుతూ కార్మికుని కుటుంబంలో అమ్మ, నాన్న, భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని, ఆయన మరణంతో కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయి రోడ్డున పడిందని తెలిపారు. కార్మికుడికి 2నెలల నుండి వేతనం రాలేని కారణంతో మనస్తాపం చెంది బలవన్మరణానికి పాల్పడ్డాడని పేర్కొన్నారు. కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుని కుటుంబానికి 3 ఎకరాల భూమి ఇచ్చి అండగా ఉండాలన్నారు. ముగ్గురు పిల్లలను ప్రభుత్వ గురుకులాల్లో చదువుకునే విధంగా అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల ఉపాధ్యక్షులు అశోక్, మండల నాయకులు రవి, సాయబ్‌రావు, కిరణ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

అఖిల భారత మత్స్య మహిళా జాతీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నస్పూర్

అఖిల భారత మత్స్య మహిళా జాతీయ సదస్సు పోస్టర్‌ను బుధవారం ఫిషరీస్ ఇన్‌స్పెక్టర్ రాందాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం జిల్లా కార్యదర్శి బోడంకి చందు మాట్లాడుతూ తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహిళల జాతీయ సదస్సు ఫిబ్రవరి 8న సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్‌లో జరుగనుందని తెలిపారు. జిల్లాలో మత్స్యకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మార్కెట్ల వద్ద కనీస సౌకర్యాలు లేక మహిళలు రోడ్లమీద చాపలు పెట్టుకొని అమ్ముకుంటున్నారని తెలిపారు. మహిళల సొసైటీలకు రూ.10లక్షలు సబ్సిడీతో రుణం అందించాలని, విద్య, వైద్య ఉద్యోగ రంగాల్లో మత్స్యకారులకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పానెం రాజన్న, రాజమల్లు, గంగన్న, రాజన్న, పర్వతాలు, లచ్చన్న, కుమార్ పాల్గొన్నారు.

ఎస్టీపీపీ క్రికెట్ లీగ్-2025 విజేత థండర్ స్ట్రైకర్స్

- పీఎంపీఎల్ గేమ్ ఛేంజర్స్ వర్సెస్ థండర్ స్ట్రైకర్స్ మధ్య హోరాహోరీ పోరు



నవతెలంగాణ-జైపూర్

10 రోజుల నుండి కొనసాగుతున్న ఎస్టీపీపీ క్రికెట్ లీగ్-2025 పోటీల్లో థండర్ స్ట్రైకర్స్ జట్టు విజేతగా నిలిచింది. క్రికెట్ లీగ్ 11వ సీజన్ పోటీల్లో 10 జట్లు పాల్గొనగా థండర్ స్ట్రైకర్స్, పీఎంపీఎల్ గేమ్ ఛేంజర్స్ జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. బుధవారం ఈ రెండు జట్ల మధ్య హోరీహోరీగా సాగిన పోటీలో థండర్ స్ట్రైకర్స్ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. టాస్ గెలిచిన పీఎంపీఎల్ గేమ్ ఛేంజర్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 126 పరుగులకు ఆలౌట్ అయింది. థండర్ స్ట్రైకర్స్ జట్టు బౌలర్ ప్రమోద్ యాదవ్ 4 ఓవర్లలో 16 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. తర్వాత బ్యాటింగ్ చేపట్టిన థండర్ స్ట్రైకర్స్ జట్టు 16.4 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 127 పరుగులతో విజయం సాధించింది. కెప్టెన్ శ్రీకాంత్ 39 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టుకు విజయాన్ని సాధించి పెట్టాడు. ఫైనల్ మ్యాచ్‌లో మంచి బౌలింగ్ ప్రదర్శించిన ప్రమోద్ యాదవ్‌కు మ్యాన్ ఆఫ్ దీ మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ అవార్డును ఎస్టీపీపీ ఇన్‌చార్జీ ఈడీ శ్రీనివాసులు ప్రదానం చేశారు. రన్నర్స్‌గా పీఎంపీఎల్ గేమ్ ఛేంజర్స్‌తో పాటు 2వ రన్నర్‌గా ఎస్టీపీపీ మవేరిక్స్ జట్టు ట్రోఫీతో సరిపెట్టుకుంది.

11వ సీజన్ క్రికెట్ లీగ్-2025 మొత్తంగా...

సీజన్ మొత్తంలో 84 పరుగులు సాధించడమే కాకుండా తనదైన బౌలింగ్‌తో 8 వికెట్లు పడగొట్టిన క్రీడాకారుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఫీల్డింగ్‌లో 4 క్యాచ్‌లతో పాటు 3 రనౌట్లతో అత్యుత్తమ క్రీడాప్రతిభతో మ్యాన్ ఆఫ్ దీ సిరీస్‌గా అవార్డు అందుకున్నారు. అంతే కాకుండా విష్ణువర్ధన్‌రెడ్డిని బెస్ట్ ఫీల్డర్ అవార్డు కూడా వరించింది. అదేవిధంగా బ్యాటింగ్‌లో 121 పరుగులు సాధించిన విజయ్‌కి బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా, 11 వికెట్లు తీసిన రత్నాకర్‌కు బెస్ట్ బౌలర్‌గా, బెస్ట్ క్యాచర్ ఆఫ్ దీ ఇయర్‌గా సురేష్ పులి అవార్డు అందుకున్నారు.

సింగరేణి-పీఎంపీఎల్ హెచ్‌ఓడీల మధ్య స్నేహపూర్వక మ్యాచ్

ఎస్టీపీపీ క్రికెట్ లీగ్-2025 ఫైనల్ మ్యాచ్‌కు ముందు సింగరేణి వర్సెస్ పీఎంపీఎల్ హెచ్‌ఓడీల మధ్య బుధవారం ఉదయం స్నేహపూర్వక మ్యాచ్ జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన సింగరేణి హెచ్‌ఓడీ జట్టు 10 ఓవర్లలో 75 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన పీఎంపీఎల్ హెచ్‌ఓడీ జట్టు 69 పరుగులకు పరిమితమై పరాజయం పాలైంది. 35 పరుగులు సాధించిన డీజీఎం సంతోష్ కుమార్ మ్యాన్ ఆఫ్ దీ మ్యాచ్ అవార్డును దక్కించుకున్నాడు. ప్లాంట్ ఇన్‌చార్జీ ఈడీ శ్రీనివాసులు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఎస్టీపీపీ లీగ్-2025 11వ సీజన్ క్రికెట్ పోటీలు విజయవంతంగా పూర్తి చేసుకోవడంతో పాటు నిర్వాహణ బాధ్యతలను ఎలాంటి ఆటంకం లేకుండా చూసిన క్రికెట్ లీగ్ చీఫ్ కోఆర్డినేటర్ పంతులా నాయక్‌ను ప్లాంట్ జనరల్ మేనేజర్, ఇన్‌చార్జీ ఈడీ శ్రీనివాసులు అభినందించారు. అదేవిధంగా కోఆర్డినేటర్లుగా వ్యవహరించిన సుబ్బారావు, ఏకే సింగ్, సురేష్ పులిని కూడా అభినందించారు. విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ ఓఅండ్ఎం జేఏస్ సింగ్, అఖిల్ కపూర్, కేఎస్ఎన్ ప్రసాద్, సుధాకర్, రమేష్, చంద్రసాహూ, సత్యనారాయణరెడ్డి, సుముద్రాల శ్రీనివాస్, ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

'ఇందిరా మహిళా శక్తి' ద్వారా ఆర్థిక చేయూత

- మంచిర్యాల కలెక్టర్ దీపక్ కుమార్



నవతెలంగాణ-మందమర్రి

మహిళలు ఆర్థిక స్వావలంబన పొందేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఆర్థిక చేయూత అందించి ప్రోత్సహిస్తుందని, ఈ అవకాశాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయ సమీపంలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను డీఆర్‌డీఓ కిషన్‌తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అవకాశం కల్పిస్తుందని, స్వయం సహాయక సంఘాల మహిళలు వినియోగించుకోవాలని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో క్యాంటీన్లు, మీ-సేవ, పెరటి కోళ్లు, కోళ్ల పారం, పాల డెయిరీ, ఈవెంట్ మేనేజ్మెంట్ తదితర వివిధ నిర్దిష్ట అంశాలను పొందుపర్చడం జరిగిందని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాంటీన్‌లో నాణ్యతతో కూడిన రుచికరమైన ఆహారాన్ని వినియోగదారులకు అందించాలని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అభివృద్ధి అవకాశాలను వినియోగించుకొని మహిళలు ఆర్థికంగా ఎదగడంతో పాటు తమ కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. వివిధ రకాల ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా జారీ చేయాలని, వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్, ఎంపీడీఓ రాజేశ్వర్, డీపీఎం స్వర్ణలత, ఏపీఎం లలిత, సమాఖ్య మహిళలు పాల్గొన్నారు.

కాలం చెల్లిన పాల పదార్థాల అమ్మకాలు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

పట్టణంలోని విజయ మిల్క్ పార్లర్‌లో కాలం చెల్లిన బాదం మిల్క్‌ను వినియోగదారుడు గుర్తించాడు. ఇలా కాలం చెల్లిన పాల పదార్థాలు, ప్యాకెట్లలో లభించే చిరు తినుబండారాలను విక్రయిస్తున్నట్టు వెలుగు చూస్తున్నాయి. చాలా రకాలు వస్తువులపై ఎఫ్ఎస్ఎస్ఏ(ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా)స్టాంపు లేకుండానే అమ్ముతున్నారని వినియోగదారులు మండిపడుతున్నారు. ఎలాంటి స్టాంపులు లేకుండా ఉండడంతో అవి ఎప్పుడు తయారయ్యాయో? ఎన్నాళ్లు వాడుకోవచ్చో అమ్మేవారికి కూడా తెలియదు. ఈ మధ్య కాలంలో కాలం చెల్లిన వాటిని దొంగతనంగా అమ్ముతున్నట్టు పలువురు పేర్కొంటున్నారు. ఆయా వస్తువులకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని నాసి రకాలను తెచ్చి జనాలకు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు. చిన్న పిల్లలు తినే స్నాక్స్ ప్యాకెట్లు నకిలీ పేర్లతో షాపుల్లో విచ్చలవిడిగా దొరుకుతున్నాయి. తల్లిదండ్రులకు ఆ విషయం తెలియకపోవడం, ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయకపోవడంతో పిల్లలు వాటిని తిని రోగాల బారినపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇలాంటి వాటిని అమ్మే షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలోని మాడల్ స్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు దేవరాజన్(45) గుండెపోటుతో మృతి చెందాడు. పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపిన వివరాల ప్రకారం..ఇచ్చోడ మండలం కోకస్‌మన్నూర్ గ్రామానికి చెందిన దేవరాజన్ మోడల్ పాఠశాలలో ఎనిమిది సంవత్సరాల నుంచి ఇంగ్లీష్ టీచర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. బుధవారం పాఠశాల సెలవు అనంతరం తనకు గుండెలో నొప్పి వస్తుందని వాంతులు చేసుకున్నాడు. తోటి ఉపాధ్యాయులు ఆయనను ముందుగా ప్రయివేటు ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే ప్రభుత్వం సివిల్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లఉన్నారు.



కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



మండలంలోని మార్కెట్ యార్డులో బుధవారం కందుల కొనుగోళుకేంద్రాన్ని తహసీల్దార్ ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన కంది పంటకు దళారులకు అమ్మి నష్టపోవద్దన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో క్వింటాళుకందులకు రూ.7550 కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు తమ వెంట పట్టా పాస్ బుక్, అకౌంట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకురావాలని సూచించారు. కార్యక్రమములో సీఈఓ ధరమ్ సింగ్, సిబ్బంది సునీల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని లింగోజి తండా, శ్యామ్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు కాపాడాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి సెడమాకి రామారావు కోరారు. బుధవారం తహసీల్దార్ ప్రవీణ్ కుమార్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యామ్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో కొంతమంది ఆక్రమణదారులు ప్రభుత్వ భూమిని చదును చేసి అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అదే విధంగా లింగోజి తండా గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 79లో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో భూ బదలాయింపు చట్టం, పెసా చట్టం ఉన్న ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు కొనసాగిస్తున్న వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అర్క ఓమేష్, మరప శంభు, ఆత్రం మారుతి, అరక గంగారాం, కనక జై వంతరావు ఉన్నారు.

అగ్ని ప్రమాదంలో ఎద్దు మృతి



నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని లింగాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి అగ్నిప్రమాదంలో పశువుల కొట్టం దాహనమై ఎద్దు మృతి చెందగా మరొక ఎద్దుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో ఎద్దులతో పాటు పశు గ్రాసం(గడ్డి), వ్యవసాయ పనిముట్లు దగ్ధం అయినట్లు బాధితుడు తోడశం పూలరి తెలిపాడు. ఈ ప్రమాదంలో రూ.2.లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని బాదితుడు వాపోయాడు. ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందించి ఆదుకోవాలని కోరారు.

వర్గీకరణ కేటగిరీలుగా విభజించడం హర్షణీయం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వర్గీకరణ ముప్పై ఏండ్ల పోరాటంలో అనేక మంది ప్రాణాలతో రాష్ట్ర ప్రభుత్వం కేటగిరీలను విభజించడం హర్షణీయమని మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చందాల రాజన్న అన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణకు సంబంధించి 1, 2, 3 కేటాగిరిలను విభజించడాన్ని స్వాగతిస్తూ బుధవారం పట్టణంలో సంబరాలు జరుపుకున్నారు. అంబేద్కర్ చౌక్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మందకృష్ణమాదిగ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏండ్లుగా మాదిగలు ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించారన్నారు. అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి కేటాగిరిలను విభజించడం హర్షణీయమన్నారు. ఇందులో మాదిగలకు 9, మాలలకు 5 శాతం ఇచ్చారన్నారు. కానీ 18 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. వర్గీకరణ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి కేటాగిరిలను ఏర్పాటు చేసిన సీఎం రేవంత్‌తో పాటు మంత్రులకు మాదిగల తరపున ధన్యవాదలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బిక్కి గంగాధర్, అశోక్, సంజయ్, గాలినెల్లి నాగన్న, మల్యాల మనోజ్, రాందాస్, దయాకర్, నవీన్, సాగర్ పాల్గొన్నారు.

30 ఏండ్ల పోరాట ఫలితమే వర్గీకరణ

30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తూ ఎందరో మాదిగ అమరవీరుల పోరాట ఫలితమే నేడు తెలంగాణ రాష్ట్రంలో మాదిగ ఉప కులాలు అనుభవించబోయే వర్గీకరణ ఫలాలు ఫలాలని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు మల్లెల మనోజ్ మాదిగ అన్నారు. బుధవారం పట్టణంలోని అంబెద్కర్ చౌక్‌లో తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవి, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ముందుగా అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జేఏసీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మోతే బారికరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాందాస్, జిల్లా కోశాధికారి లింగంపల్లి ప్రసన్నకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ నర్సింగ్, జిల్లా ఉపాధ్యక్షులు కత్తి గంగాధర్, జిల్లా నాయకులున్నారు.

రాష్ట్రస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్‌కు విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ-ఖానాపూర్

తెలంగాణా ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టులో మస్కాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. 10వ తరగతి విద్యార్థిని జక్కుల యోగేష్ ప్రతిభ కనబర్చి ఆంగ్ల మాధ్యమం విభాగంలో ఈ నెల 12న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పరీక్షకు హాజరు కానున్నారు. ఈసందర్భంగా బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బోనగిరి నరేందర్ రావు, ఉపాధ్యాయులు కుర్ర శేఖర్, జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య, శోభారాణి, దీప్తి, షఫీ, ఇమ్రాన్, ఫరాజ్, కిషన్ ప్రసాద్, లక్ష్మణ్ రావు చందన, విజయ్, రవి, స్వప్న, గంగాధర్, రమేష్, సృజన, ఝాన్సీరాణి పాల్గొన్నారు.

వంజర్‌లో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-సారంగాపూర్

నిర్మల్ లోగల తిరుమల నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వంజర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోగులను వైద్యులు రాజశేఖర్ రెడ్డి, శివకుమార్ పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఇందులో మాజీ ఆత్మ డైరెక్టర్ మహేష్ యాదవ్, గ్రామస్తులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



కరుగుతున్న మొరం గుట్టలు

- యథేచ్ఛగా టిప్పర్లలో అక్రమంగా తరలింపు
- 'మామూలు'గా తీసుకుంటున్న అధికారులు



నవతెలంగాణ-ఖానాపూర్

ప్రకృతిలో అందమైన సహజ సహజ సిద్ధంగా ఉన్న గుట్టలను కరిగిస్తున్నారు. పట్టా భూముల చదును(లేవలింగ్) పేరుతో నేషనల్ హైవే రోడ్డు పనులకు టిప్పర్లలో అక్రమార్కులు మొరంను తరలిస్తున్నారు. వీరిపై చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారు. సమాచారం ఉన్న పట్టించుకోకుండా మామూలుగా చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ఖానాపూర్ మండలంలోని సింగపూర్ గ్రామ శివారులో పట్టా భూమి చదును(లెవెలింగ్) చేసుకునే సాకుతో నేషనల్ హైవే రోడ్డు పనులకు సుమారు 6 టిప్పర్లలో అక్రమ మోరాన్ని తరలిస్తున్నారు. సింగపూర్ పెద్దమ్మతల్లి వెళ్లే రహదారి నుంచి మొరం తవ్వకాలు జరుపుతున్న ప్రదేశం వరకు గుట్ట మధ్యలో నుంచి రోడ్డు నిర్మాణాన్ని ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన రోడ్డు గుండా యధేచ్ఛగా టిప్పర్లలో మోరాన్ని తరలిస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో మోరాన్ని కొల్లగొడుతున్న సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామ కమిటీల తీర్మానాలు చేసి మోరాన్ని తరలిస్తున్నట్లు సమాచారం. ఈ విషయమై దిమ్మదుర్తి రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా ఫారెస్ట్‌కు సంబంధించిన భూమి నుండి మొరం తీయడం లేదని మొరాం తవ్వకాలు జరిపే భూమి ఫారెస్ట్‌కు సంబంధించింది కాదన్నారు. మొరం తవ్వకాలు జరుగుతున్న స్థలాన్ని సందర్శించినట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై తహసీల్దార్ సుజాతను వివరణ కోరగా సింగపూర్ గ్రామ శివారులో ఎలాంటి మొరం తవ్వకాలకు పర్మిషన్ లేదన్నారు. తవ్వకాలు జరుపుతున్న చోటకు అధికారులను పంపిస్తామని చెప్పారు.

కేంద్రం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల నిర్వీర్యం, వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని బుధవారం కలెక్టరేట్ ఎదుట కేంద్ర కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తు హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలతో పాలన సాగిస్తుందన్నారు. కార్మికుల 44 చట్టాలను నాలుగు కోడ్లుగా రైతులకు అన్యాయం చేసేల మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చిందన్నారు. అదే విధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల కేంద్ర బడ్జెట్ జిల్లా ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేశారన్నారు. జిల్లాలో టెక్స్‌టైల్ పార్కు, రైల్వేలైన్, విమానాయశ్రయం, సీసీఐ పునరుద్ధరణ, పారిశ్రామిక కారిడార్ వంటి ప్రాజెక్టుల్లో ఏ ఒక్కదానికి కూడా కేంద్రం నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. ఆదిలాబాద్ ఎంపీ వీటి సాధనకు కృషి చేయాలని, అప్పటి వరకు కార్మిక, రైతు సంఘాలతో ధర్నాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ధర్నాలో నాయకులు లంక రాఘవులు, బండి దత్తాత్రి, ఆశన్న, అగ్గిమల్ల స్వామి, లోకారి పోశెట్టి, జగన్ సింగ్, చిలక దేవిదాస్, అశోక్, వెంకట నారాయణ, లింగాల చిన్నన్న, సురేందర్, గణేష్, నాయకులు పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రతులను దహనం చేసిన కార్మిక సంఘాలు



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులు, కార్మికులను, దేశ పేదలను పక్కనపెట్టి కార్పొరేట్ అనుకూల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల నాయకులు కే.రాజన్న, ఎస్.విలాస్, నూతన్ కుమార్, నందిరామయ్య, ఎస్ఎన్ రెడ్డి, రాజు, ఎస్.రాజేష్ ఆరోపించారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందన్నారు. రైతులు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేసిన వాటి ప్రస్తవ బడ్జెట్‌లో లేదన్నారు. దేశవ్యాప్త నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వ, ప్రయివేట్ రంగాల్లో పరిశ్రమల రూపకల్పనకు ఉపాధి పెంచే చర్యలు చేపట్టకపోవడం, మరోవైపు కార్పోరేట్లకు అనేక రాయితీలు ప్రకటిస్తూ బడ్జెట్‌ని రూపొందించడం ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాన్ని సూచిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఎం.బక్కన్న, రామ్ లక్ష్మణ్, దాకూర్ తిరుపతి, లింగన్న, లక్ష్మి పాల్గొన్నారు.

ఏకపక్ష వర్గీకరణపై మాలల ఆందోళన

- సీఎం దిష్టిబొమ్మ దహనానికి యత్నం
- అడ్డుకున్న పోలీసులు.. స్వల్పఉద్రిక్తత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్‌టౌన్

రాజ్యాంగంలోని 341 ఆర్టికల్ ప్రకారం వర్గీకరణ చేయాలని తాము చెప్పిన వినకుండా ఏకపక్షంగా అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఓ వర్గానికి వత్తాసు పలికేలా బిల్లును అమోదించడం సరైంది కాదని మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొప్పుల రమేష్ అన్నారు. బుధవారం సంఘం ఆధ్వర్యంలో సీఎం తీరును నిరసిస్తూ కలెక్టర్ చౌక్‌లో నిరసన తెలిపారు. అనంతరం సీఎం ఫ్లెక్సీని దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు వాటిని లాక్కున్నారు. దీంతో వారి మధ్య తోపులాట జరగడంతో కాస్త ఉద్రిక్తత నెలకొంది. అనంతరం రోడ్డుపై బైటాయించి సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీలోని మాల, మాదిగలను విడగొట్టేలా సీఎం రేవంత్ మంగళవారం ఎస్సీ వర్గీకరణ బిల్లును అమోదించారన్నారు. 16 ఉప కులాలున్న మాదిగలకు 9 శాతం, 26 ఉప కులాలున్న మాలలకు కేవలం 5 శాతం కేటాయించారన్నారు. తాము వర్గీకరణకు వ్యతిరేకం కాదని కానీ రాజ్యాంగ బద్ధంగా 341 ఆర్టికల్ ప్రకారం కాకుండా ఏకపక్షంగా 1, 2, 3 కేటాగిరిలను ఏర్పాటు చేశారన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో మాలలు అని సూచించే విధంగా ఎక్కడ పొందుపర్చాలేదన్నారు. మాలలు రాష్ట్రంలో లేరని చెప్పడంతో శక్తిని ప్రదర్శించేలా గత డిసెంబర్‌లో హైదరాబాద్‌లో సింహగర్జన నిర్వహించామన్నారు. దానిపై కూడా కాంగ్రెస్ విమర్శలు చేసిందనారు. వచ్చే ఎన్నికల్లో మాలల శక్తిని కాంగ్రెస్‌కు చూపిస్తు బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సుధాకర్, మేకల మల్లన్న, అశోక్, రాజేశ్వర్, రాఘవేంద్ర, మెట్టు ప్రహ్లాద్, జగదీష్, రమేష్, ప్రదీప్, భూమన్న, ఉశన్న, లింగన్న పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

నిర్మల్ టౌన్ : ఎస్సీ వర్గీకరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ బత్తుల రంజిత్, వెంకటస్వామి డిమాండ్ చేశారు. బుధవారం టాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏకసభ్యా కమిషన్ రిపోర్ట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వానికి తీర్మాణ లేఖను రాష్ట్ర ప్రభుత్వం పంపడం రాజకీయ కుట్రగా భావిస్తున్నామన్నారు. మాల మాదిగల మధ్య కుల చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుతున్నారన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు పొలిట్‌బ్యూరో చైర్మన్ శ్రీరాములు, తెలంగాణ రాష్ట్ర బీఎస్‌ఐ అధ్యక్షులు గడపలే ప్రభాకర్, టీఎన్జీఓ అధ్యక్షులు వి ప్రభాకర్, సారంగాపూర్ మాజీ జెడ్పీటీసీ రొడ్డ మారుతి, ఎర్రోళ్ల పురుషోత్తం, ఆకుల రమేష్, మామడ మండల అధ్యక్షులు డీ మధు, సంపేర్ల రత్నయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు

ఉట్నూర్ : ఎస్సీ వర్గీకరణను ఏబీసీలుగా విభజించడానికి అసెంబ్లీ శాసనసభ, విధాన సభలో ఆమోదించడాన్నీ నిరసిస్తూ బుధవారం పట్టణంలోని అంబెద్కర్ చౌక్‌లో మాల నేతకాని మహర్ నాయకులు నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాని హనం చేసి నినందించారు. కార్యక్రమంలో నాయకులు కటం రమేష్,సింగారే భరత్ లు మాట్లాడుతూ రాజ్యాంగ వ్యతిరేకంగా ఏకపక్షంగా ఆమెదించారన్నారు. ఇందులో జగ్జీవన్, ఆసన్న, ముకుంద, కేశవ్ పాల్గొన్నారు.



నిర్మల్ టౌన్



ఉట్నూర్

పుస్తక పఠనంతో జ్ఞానం, ఆలోచన శక్తి మెరుగు

- మొబైల్ వ్యాన్ ప్రారంభించిన కలెక్టర్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పుస్తకాలు చదివితే జ్ఞానంతో పాటు ఆలోచన శక్తి పెరుగుతుందని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా ఆధ్వర్యంలో మొబైల్ పుస్తక పరిశ్రమ వ్యాన్‌ను ఏర్పాటు చేశారు. దీనికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై వ్యాన్‌ను ప్రారంభించారు. అనంతరం అందులోని పుస్తకాలను పరిశీలించి అభినందించారు. అదే విధంగా ఎన్ఆర్ఐ వాసుల తరపున పాఠశాలలో ఏర్పాటు చేసిన లైబ్రరీని కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులు నిత్యం పుస్తకపఠం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జ్ఞానం, ఆలోచన శక్తి పెరగాలంటే నిత్యం పుస్తకాలు చదవాలన్నారు. మహనీయులు, స్వతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్ర కలిగిన పుస్తకాలు చదివితే ప్రేరణ, గమ్యాలను చేరుకునే శక్తి వస్తుందన్నారు. నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా నాలుగు రోజుల పాటు జిల్లాలో పుస్తక ప్రదర్శనతో పాటు అమ్మకాలు చేపడుతుందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన లైబ్రరీని వినియోగించుకుంటు మంచి విషయాలను తెలుసుకోవాలన్నారు. ఆ దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తు దిశ నిర్దేశం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఈఓ ప్రణీత, ఎంఈఓ సోమయ్య, లక్ష్మీపూర్ హెచ్‌ఎం కోరెడ్డి అశోక్, ప్రధానోపాధ్యాయుడు రమేష్ రెడ్డి, సెక్టోరియల్ అధికారి సుజాత్ ఖాన్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి



నవతెలంగాణ-ఇచ్చోడ

కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ఇన్‌చార్జి గొనె రవి కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ అధ్యక్షులను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీగా గెలిచిన వెంటనే నిరుద్యోగులకు స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాల ఏర్పాటు, పెండింగ్ స్కాలర్ షిప్ బకాయిలు, పెండింగ్ డీఏలను ప్రభుత్వంతో విడుదల చేసేలా కృషి చేస్తారాని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు కొమురం కొటేష్, మెహరాజ్ హమ్మద్, జలై జాక్, బోథ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్, ముస్తఫా, విజయ్ సింగ్, రవికాంత్, మదుకర్ పాల్గొన్నారు.

ప్రయివేట్ ఉద్యోగాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రయివేట్ రంగంలో వచ్చే ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అతిక్ బేగం సూచించారు. బుధవారం కళాశాలలో అప్ గ్రేడ్, టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్, ముత్తూట్ ఫిన్ కార్ప్‌లో ఉద్యోగాల కోసం నిర్వహించిన జాబ్ మేళకు విశేష స్పందన లభించింది. జిల్లాలోని నలు ప్రాంతాల నుండి నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆయా హెచ్‌ఆర్‌లు సీనియర్ మేనేజర్ వినయ్ వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి విధులు, వేతనం, శిక్షణ తదిరత వాటి గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిగ్రీ పాసైన నిరుద్యోగులు ప్రయివేట్ రంగాల్లో వచ్చే అవకాశాలను వినియోగించుకుంటు స్థిరపడాలన్నారు. ప్రయివేట్ సెక్టార్‌లో కూడా మంచి వేతనంతో కూడా ఉద్యోగాలున్నాయన్నారు. వాటి గురించి తెలుసుకుంటు ముందుకుసాగాలన్నారు. కాగా మొత్తం 150మంది నిరుద్యోగులు హాజరైనట్లు పేర్కొన్నారు. ఇందులో 45 మంది ఇక్కడ ఎంపిక అయ్యారని తెలిపారు. తదుపరి ఇంటర్వ్యూ హెడ్ ఆఫీస్‌లో ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రఘు, గణపతి, టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ కోటయ్య, మెంటర్ చైతన్య, కృష్ణ, అధ్యాపకులు నరేష్, కునల్, గోపాల్, పృథ్వీరాజ్, సిబ్బంది ఉన్నారు.

నేడు నాగోబా జాతర హుండీ లెక్కింపు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని కేస్లాపూర్ నాగోబా జాతర జనవరి 28 నుంచి ఫిబ్రవరి 4 వరకు కొనసాగింది. ఈ సందర్భంగా భక్తులు నాగోబాకు సమర్పించిన కట్న, కానుకలను గురువారం నాడు లెక్కింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ రాజమౌళి ఒక ప్రకటనలో తెలిపారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

నవతెలంగాణ-చింతలమానేపల్లి



విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిచాలని తహసీల్దార్ మునవార్ షరీఫ్ అన్నారు. బుధవారం మండలంలోని బాబాపూర్ గ్రామంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటలను పరిశీలించి, పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సిబ్బందికి ప్రతి రోజు భోజనం సమయంలో విద్యార్థులకు అందించే ముందు తప్పని సరిగా ఉపాధ్యాయులు రుచి చూసిన తర్వాతే భోజనం అందించాలని తెలిపారు. ఎలాంటి సమస్యలున్నా సమాచారం అందిస్తే పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానన్నారు. ఆయనతో పాటు రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులున్నారు.

బెల్లంపల్లి ఏరియాలో పర్యటించిన సేఫ్టీ జీఎం

నవతెలంగాణ-రెబ్బెన



బెల్లంపల్లి ఏరియాలో కార్పోరేట్ సెఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ బుధవారం పర్యటించారు. గోలేటిలోని జనరల్ మేనేజర్ కార్యాలయానికి చేరుకున్న ఆయనను ఏరియా అధికారులు సన్మానించి మొక్కను అందించి స్వాగతించారు. అనంతరం ఖైరిగూడ ఉపరితల గనికి చేరుకున్నారు. ప్రాజెక్ట్ ఉత్పత్తి వివరాలను బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం.శ్రీనివాస్ ఆయనకు వివరించారు. ఉపరితల గనిలోకి చేరుకొని రక్షణ చర్యలను, అంతర్గత డంపులు, బొగ్గు బెంచ్‌లను పరిశీలించారు. ఉత్పత్తితో పాటు రక్షణకు అధిక ప్రాదాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ జీఎం(సేఫ్టీ) కె.రఘు కుమార్, ప్రాజెక్ట్ అధికారి మచ్చగిరి నరేందర్, పీఈ వీరన్న, మేనేజర్ జే.శంకర్ పాల్గొన్నారు.

పీఎం శ్రీ పథకం పనులను త్వరగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ప్రధానమంత్రి శ్రీ పథకం కింద ఎంపికైన ఆదర్శ, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, జిల్లా పరిషత్ ఉన్నత, ఆశ్రమ పాఠశాలలలో చేపట్టిన పనులను వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి గమ్మునియల్‌తో కలిసి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎంపికైన పాఠశాలలలో శాశ్వత ప్రాతిపదికన చేపట్టిన మౌలిక వసతులు, తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం, బాలికల మూత్రశాలల నిర్మాణం, ప్రహరీ గోడల నిర్మాణాల పనులను త్వరగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా సిద్ధం చేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులకు పూర్తిస్థాయి సౌకర్యాల నడుమ నాణ్యమైన విద్యా బోధన అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో జిల్లాలో మంజూరైన పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం పనుల పురోగతిపై సమీక్షించారు. కార్యక్రమంలో విద్యాశాఖ ప్రణాళిక సమన్వయకర్త ఆబిద్ అలీ, ఇంజనీరింగ్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

దసలి పట్టు కాయల వేలం



నవతెలంగాణ-కౌటాల

మండలంలోని తలోడి దసలి పట్టు పరిశ్రమలో రైతులు పండించిన పట్టు కాయలను అధికారులు బుధవారం వేలం నిర్వహించారు. హన్మకొండ సెరికల్చర్ జాయింట్ డైరెక్టర్ అనసూయ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. తలోడి పట్టు పరిశ్రమ పరిధిలో అంబగట్ట కోర్సీని, ముంజంపెల్లి, కాటెపల్లి గ్రామాల్లోని 180 మంది రైతులు 8 లక్షల పట్టు కాయలను పండించారు. ఈ వేలంలో చత్తీస్‌ఘడ్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి ఐదుగురు వ్యాపారులు పాల్గొన్నారు. వెయ్యి కాయలకు రూ.4,450 పాట పాడి ఇండియన్ టస్సర్ హ్యాండి క్రాఫ్ట్ ఛత్తీస్గఢ్ ప్రతినిధి నంద కుమార్ కొనుగోలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు సాధించే పంట కేవలం దసలి పట్టు ఒక్కటేనని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించెందుకు ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో శాస్త్ర వేత్తలు భగవానులు, అసిస్టెంట్ డైరెక్టర్ పార్వతి, హైదరాబాద్ సెరికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, అర్టికల్చర్ సెరికల్చర్ జిల్లా అధికారి అబ్దుల్ నదీం, కాగజ్‌నగర్ అర్టికల్చర్ సెరికల్చర్ అధికారిని సుప్రియ, సెరికల్చర్ అధికారి చెన్నూర్ యానస్, టెక్నికల్ అసిస్టెంట్ సోము, సిబ్బంది నర్సన్న, రైతులు పాల్గొన్నారు.

శ్రీనిధి బకాయిలు శతశాతం పూర్తి చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో శ్రీనిధి బకాయిలు 100 శాతం పూర్తి చేయాలని శ్రీనిధి జోనల్ మేనేజర్ టీవీ రవికుమార్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో డీఆర్డీఓ దత్తారావు, ఏపీడీ రామకృష్ణతో కలిసి మండల స్థాయి శ్రీనిధి బకాయిలపై ఏపీఎం, సీసీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొండిబకాయలున్న ప్రతి గ్రామ సంఘం 100 శాతం పూర్తి చేయాలన్నారు. ఫిబ్రవరి 17 నాటికి ఈ మొత్తం 80 శాతానికి తగ్గకుండా ఉండాలన్నారు. రికవరీ వేగంగా చేయాలని ఆదేశించారు. మార్చి నాటికి రికవరీ 95శాతం తగ్గకూడదన్నారు. అర్హతగల గ్రామ సంఘాలు రుణాలు తీసుకోవడమే కాకుండా వాటిని తిరిగి చెల్లించడం కూడా 100 శాతం చేయాలన్నారు. ఫిబ్రవరి 15 నాటికి బ్యాంకు లింకేజీ కూడా శతశాతం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీనిధి ఆర్ఎం శ్రీనివాస్, డీపీఎంలు అన్నాజీ, యాదగిరి, యశోద, మండలాల ఏపీఎంలు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై కేసు సరికాదు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామిపై కేసు పెట్టడాన్ని ఖండిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బోయిరే రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రహీం పాషా, కోశాధికారి పిడుగు అంకులు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌కు రెండు గ్రామపంచాయతీలు అప్పగించడంతో ఒక గ్రామ పంచాయతీలో హాజరు పూర్తి చేసి మరో గ్రామ పంచాయతీకి వెళ్ళగా మొదటి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనిచేస్తున్న తల్లి కూతురు బండరాయి మీద పడి చనిపోయారన్నారు. దీనికి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ను బాధ్యులను చేయడం సరైన విధానం కాదన్నారు. వెంకటస్వామిపై పెట్టిన కేసు వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు బహిష్కరించి ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఇదే సందర్భంలో మరణించిన తల్లి కూతుర్లకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ కేంద్రం దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యతిరేకిస్తూ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయం ఎదుట ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తిరోగమనంగా దేశ అభివృద్ధికి శాపంగా ఉండనున్నదని తెలిపారు. సరళీకృత ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేసేందుకు ఊతమిచ్చేలా బడ్జెట్ రూపకల్పన జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి, నిరుద్యోగ సమస్యను పరిష్కరించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఉపాధి కల్పన, కార్మిక భద్రతకు సంబంధించిన అంశాలు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించకపోవడం అన్యాయమన్నారు. వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత అని చెప్పి బడ్జెట్ కేటాయింపులు ప్రకటించకుండా రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం మరోసారి మోసగించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మొండిగా బరితెగించి ప్రజావ్యతిరేక విధానాలను అమలు జరుపుతున్న నేపథ్యంలో శ్రామికులు, కర్షకులు, ప్రజానీకం ఐక్యంగా పోరాటాలకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పెరక శ్రీకాంత్, బాలకిషన్, జిల్లా నాయకులు నంది పద్మ, మాట్ల రాజు, తిరుపతి నవీన్ దుర్గాప్రసాద్, అనుబంధ కార్మిక సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి కృషి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం ఇందిరా మహిళా శక్తి పథకం కింద జిల్లా మత్స్య శాఖ ద్వారా రాయితీతో మంజూరైన చేపల సంచార వాహనాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా మత్స్యశాఖ అధికారి సాంబశివరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చేందేందుకు చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకంలో క్యాంటీన్లు, మీ-సేవ, పెరటి కోళ్ల పెంపకం, కోళ్ల ఫారం, డైరీ ఇతర అనేక అంశాలను పొందుపరిచి అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోని కాగజ్‌నగర్ మండలంలోని మహిళా స్వయం సహాయక సభ్యురాలు స్వరూపకు మహిళా శక్తి పథకం కింద మంజూరైన వాహనం ద్వారా ఆర్థిక స్వావలంబన పొందాలన్నారు. మహిళ సభ్యురాలు రూ.4 లక్షలు డౌన్ పేమెంట్ కింద నగదు చెల్లిస్తే ప్రభుత్వం రూ.6 లక్షల రాయితీతో రూ.10 లక్షల విలువ గల వాహనాన్ని మంజూరు చేసిందని తెలిపారు. ఈ వాహనం ద్వారా వివిధ ప్రాంతాలలో చేపలను విక్రయించడం ద్వారా వ్యాపారాన్ని కొనసాగించి ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, సెర్ప్ సిబ్బంది, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు కృషి చేయాలి

విద్యార్థి దశలో 1 నుండి 19 సంవత్సరాలలోపు ఉండే విద్యార్థులకు నులిపురుగుల నివారణకు సమన్వయంతో అధికారులు పనిచేయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో ఈనెల 10న నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ణీత వయసుగల ప్రతి విద్యార్థికి నులిపురుగుల నివారణ మాత్ర ఆల్బెండజల్ వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 1,67,000 మంది ఒకటి నుండి 19 సంవత్సరాలు వయసు గల విద్యార్థులను గుర్తించగా వారందరికీ ఈనెల 10న మాత్రలు వేయాలన్నారు. ఒకవేళ ఎవరైనా తప్పిపోతే మరోసారి 17న ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి మాత్రలు వేసేలా చూడాలన్నారు. దీనికోసం వైద్యశాఖ, మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారులు ఇతర శాఖలతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని సూచించారు. 100శాతం లక్ష్యాన్ని సాధించేలా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రెండు సంవత్సరాలలోపు పిల్లలకు సగం మాత్ర రెండు నుండి 19 సంవత్సరాల వయసు గల వారికి పూర్తి అల్బెండోజల్ మాత్ర ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ భుజంగరావు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : డీడీ రమాదేవి

నవతెలంగాణ-కౌటాల



ఆశ్రమోన్నత పాఠశాలల్లో సీఆర్టీలు, ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని డీడీ రమాదేవి హెచ్చరించారు. బుదవారం మండలంలోని మొగడ్ దగడ్ ఆశ్రమోన్నత పాఠశాలలో కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూర్ మండలాల గిరిజన పాఠశాల హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలో కొనసాగుతున్న స్కూల్‌ల్లో మెరుగైన బోధన జరగాలని, కొన్ని చోట్ల టీచర్లు, సీఆర్టీలు విధుల్లో నిర్లక్ష్యం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. కౌటాల మండలం గురుడుపేట్ గిరిజన పాఠశాలలో పని చేసే సీఆర్టీ శారద అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడంతో ఆమెను విధులనుంచి తొలగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయని చెప్పారు. ఐటీడీఏ పీఓ స్కూల్ల పనితీరు, బోధనపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. మధ్యాహ్న భోజనం ఖచ్చితంగా పిల్లలతో కలిసి టీచర్లు తినాలని అప్పుడే నాణ్యత మెరుగవుతుందన్నారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన మెనూ పాటించే విధంగా హెచ్ఎంలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. సమయపాలన పాటించడం, అన్ని రికార్డులు సక్రమంగా నమోదుచేయాలని ఆదేశించారు. అనంతరం గిరిజన పాఠశాలలో పని చేసి రిటైర్డ్ అయిన ఆత్రం దేవయ్యను సన్మానించారు. ఈ సమావేశంలో జీసీడీఓ శకుంతల, కాగజ్‌నగర్ ఏటీడీఓ ఖమర్ హుస్సేన్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్‌లు అశోక్ కుమార్, సీహెచ్ ప్రసాద్, టీచర్లు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కేంద్రంలోని బీజేపీ సర్కార్ కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని మరోసారి బడ్జెట్ నిరూపితం చేసిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ ఆరోపించారు. పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక వర్గంతో పాటు రాష్ట్రానికి వ్యతిరేకంగా ఉందని నినాదాలు చేస్తూ కార్మికులతో కలిసి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ పూర్తిగా కార్మిక, కర్షక వర్గానికి వ్యతిరేకంగా ఉందన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు కోడులుగా చేశారని, బడ్జెట్‌లో వాటికి ఉపశమనం లభించే నిర్ణయాలుంటాయని భావించిన అవేవీ లేకపోవడం బాధాకరమన్నారు. రైతు 3 నల్ల చట్టాలను రద్దు చేయాలని, బడ్జెట్‌లో కార్మిక వర్గానికి తెలంగాణకు తీవ్రమైన అన్యాయం జరిగిందని బడ్జెట్‌ను సవరించి కార్మిక వర్గానికి, తెలంగాణకు నిధులు కేటాయించాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రయివేటీకరలను వెంటనే రద్దు చేయాలని, ఎఫ్డిఐలను ఉపసంహరించుకోవాలని, సింగరేణికి బొగ్గు బ్లాక్‌లను కేటాయించాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, రిటైర్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తమ విధానాలను మార్చుకోవాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు దివాకర్, ఉపాధ్యక్షులు సుధాకర్, నాయకులు శ్రీనివాస్, మల్లేశం, ప్రవీణ్, దివాకర్, మోహన్, తుకారం, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకం

నవతెలంగాణ-చింతలమానేపల్లి



సమాజంలో పాత్రికేయులు పాత్ర ఎంతో ముఖ్యమైందని తహసీల్దార్ మునవార్ షరీఫ్ అన్నారు. బుధవారం మండలంలోని బాబాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రెస్‌క్లబ్ ఎన్నికకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సమక్షంలో ప్రెస్ క్లబ్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సత్పుతే తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా శంకర్, కోశాధికారిగా కోట సాయిను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాత్రికేయుల భవన నిర్మాణానికి స్థలం కావాలని కోరడంతో వెంటనే స్పందించి స్థల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎస్సై ఇస్లావత్ నరేష్, ఎంఈఓ జయరాజ్, మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య, బీజేపీ సీనియర్ నాయకులు ఎల్ములే మల్లయ్య, మండల అధ్యక్షుడు డోకే రామన్న, [illegible] ఉమామహేష్, బీంకరీ నారాయణ, టోంమ్రే శ్రీనివాస్, పాత్రికేయులు ఎల్ములే మహేష్, చౌదరి హరి, డోంగ్రే సదాశివ్, తాళ్లపల్లి నవీన్ గౌడ్, డుబ్బుల మహేష్, చంద్రశేఖర్, కిరణ్, లక్ష్మణ్ ఉన్నారు.

రెండు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-బెజ్జూర్

మండలంలోని కుంటలమానేపల్లి బస్టాప్ వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..లుంబి నగర్ గ్రామానికి చెందిన బడికె అంజన్ కుమార్ సైకిల్‌పై తరలిస్తుంన్నారు. అతన్ని పట్టుకొని రెండు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వాహన చోదకులు మద్యం తాగి వాహనాలు నడపకూడదని ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాకు కొత్తగా వచ్చిన ఆధునిక బ్రీత్ ఎనలైజర్స్ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా వాహనాలను తనిఖీ చేసినప్పుడు నూతన బ్రీత్ ఎనలైజర్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. వాహన చోదకులు మద్యం మత్తులో వాహనాన్ని నడపకూడదని రోడ్డు ప్రమాదాలకు ఇది ఎక్కువగా కారణమవుతుందన్నారు. బ్రీత్ ఎనలైజర్ల ద్వారా ప్రతిరోజు వాహన చోదకులను పరీక్షించాలన్నారు. ప్రమాదాల నివారణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్పీ ప్రభాకర్ రావు, డీసీఆర్బీ డీఎస్పీ కరుణాకర్, సీఐ రాణా ప్రతాప్, ఆసిఫాబాద్, జైనూర్ సీఐలు రవీందర్, రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-కౌటాల

మండలంలో రోడ్లు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ చిత్రపటాలకు నాయకులు బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరూ.8 కోట్లతో మండలం కేంద్రం నుండి తమిడిహేటి వరకు, మొగడ్‌దగడ్ నుండి తటినగార్ వరకు రెండు రోడ్లు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగారాం, నాయకులు డబ్బా బాపు, రవీందర్ గౌడ్, పసునూరి తిరుపతి, ధోని రవి, సోమయ్య, ఆత్మరం, అవినాష్, నాగరాజు, తాటినగర్, మొగడ్‌దగడ్, విర్దండి, గొండాయిపేట్, తమిడిహేటి గ్రామస్తులున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కౌటాల



తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం డైరీ, క్యాలెండర్లను మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఎంఈఓ హన్మంతు, గెజిటెడ్ హెడ్‌మాస్టర్ సంఘ అధ్యక్షులు అబ్దుల్ లతీఫ్, కాగజనగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ బుధవారం ఆవిష్కరించారు. పాఠశాలల్లో నాణ్యమైన బోధనలు అందించేల కృషి చేయాలని ఎంఈఓ సూచించారు. అదే విధంగా సంఘం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ ప్రధాన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి జి.నానాజీ, హెచ్ఎం అరుణ్ కుమార్, వినయ్ పాల్గొన్నారు.

అక్రమంగా మొరం తరలిస్తే చర్యలు

నవతెలంగాణ-బెజ్జూర్

మండలంలె సలుగుపల్లి పరిధిలో అక్రమంగా మొరం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బెజ్జూర్ నీటిపారుదల శాఖ ఏఈ సాయి తేజ హెచ్చరించారు. బుధవారం సలుగుపల్లి ప్రాణహిత చేవెళ్ల కాలువలను ఆయన పరిశీలించారు. సలుగుపల్లి ప్రాణహిత చేవెళ్ల కాలువల సమీపంలో గల క్వారీల మొరంను అనుమతి లేకుండా తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-రెబ్బెన

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, ఆర్టీఏ మెంబర్ లావుడ్య రమేష్ పుట్టినరోజు సందర్భంగా తుంగేడ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్, నోట్ బుక్స్,పెన్నులు పంపిణీ చేశారు. పిల్లలు లక్ష్యం నిర్దేశించుకొని ప్రణాళిక బద్దంగా చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లావుడ్య రమేష్, మాజీ జడ్పీటీసీ సభ్యులు దుర్గం సోమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గం దేవాజీ, టౌన్ అధ్యక్షుడు వనమాల మురళి, మాజీ సర్పంచ్ మనేమ్ కార్తీక్, యువ నాయకులు పుదారి హరీష్, సీనియర్ నేత మోడెం రాజేంద్రప్రసాద్ గౌడ్, దుర్గం మహేష్, డోంగ్రే కార్తీక్, సోనాలె సంతోష్ పాల్గొన్నారు.

యువతను విస్మరించిన కేంద్రం

నవతెలంగాణ-దహెగాం



యువత, ఉపాధి సంక్షోభాన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గెడం టీకానంద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో డివైఎఫ్ఐ 2025 క్యాలెండర్‌ను జిల్లా కమిటీ సభ్యురాలు కుందరపు మంజులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివైఎఫ్ఐ విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగం కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైందన్నారు. బడ్జెట్‌లో కూడా నిరాశ పరిచిందన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గొడిసెల కార్తీక్, టీపీజీఎస్ మండల కార్యదర్శి నల్లి దామోదర్, నాయకులు రంగు లత, కుందరపు పూజ, రంగు మధుప్రియ, రమ్య నాగరాజు పాల్గొన్నారు.

4
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
గురువారం | ఫిబ్రవరి 06, 2025 | www.navatelangana.com

ఎమ్మెల్యే వివేక్‌ను కలిసిన మాల సంఘం నాయకులు



నవతెలంగాణ-జైపూర్

చెన్నూర్ నియోజకవర్గం మాల మహానాడు ఇన్‌చార్జి శీలం వెంకటేశంతో పాటు నర్సింగాపూర్ మాజీ సర్పంచ్ పండుగ రాజన్న చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని మార్యదపూర్వంగా కలిశారు. మాల మహానాడు రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో భాగంగా బుధవారం హైదరాబాద్ తరలివెళ్లిన నాయకులు వర్ధన్నపేట్ ఎమ్మెల్యే నాగరాజుతో కలిసి వివేక్ వెంకటస్వామిని ఆయన నివాసంలో కలిశారు. రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకులతో ఏర్పాటైన సమావేశంలో మాల మహానాడు భవిష్యత్ కార్యాచరణపై నాయకులు చర్చించినట్లు నియోజకవర్గం ఇన్‌చార్జి పేర్కొన్నారు.

ప్రోత్సాహక బహుమతులు అందజేత



నవతెలంగాణ-కాసిపేట

మందమర్రి ఏరియాలోని కాసిపేట-1 ఇన్‌క్లైన్ గనిలోలో పలువురు ఉద్యోగులకు ప్రోత్సాహ బహుమతులు అందించారు. ఉత్పత్తిని పెంపొందించడానికి, ఉద్యోగులలో ఉత్సాహాన్ని పెంపొందించడానికి ఉత్పత్తిలో ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రోత్సాహ బహుమతులు గని మేనేజర్ భూ శంకరయ్య చేతుల మీద అందించారు. ఉత్పత్తి, ఫిల్లింగ్, రవాణాలో సీ రిలే ప్రథమ స్థానాన్ని, ఏ రిలే ద్వితీయ స్థానాన్ని పొందడం జరిగిందని, మొత్తం 64 మంది ఉద్యోగులను గుర్తించి వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, పిట్ కార్యదర్శి లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

ప్రత్యక్ష పద్ధతితో డిజిటల్ పంటల సర్వే



నవతెలంగాణ-జైపూర్

మండలంలో ప్రత్యక్ష పద్ధతితో డిజిటల్ పంటల సాగు సర్వే కొనసాగుతోంది. స్థానిక ఏఈ మార్క్‌గ్లాడ్సన్‌తో కలిసి చెన్నూర్ ఏడీ బానోత్ ప్రసాద్ బుధవారం డిజిటల్ క్రాప్ సర్వేలో పాల్గొన్నారు. గతంలో క్రాఫ్ బుకింగ్‌కు అదనంగా డిజిటల్ క్రాఫ్ సర్వేతో సాగులోని పంటలను గుర్తిస్తున్నారు. మండల పరిధిలో గుర్తించిన నాలుగు క్లస్టర్‌ల పరిధిలో ముందస్తుగా గుర్తించిన 2 వేల ఎకరాల్లో డిజిటల్ క్రాఫ్ సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. జైపూర్ క్లస్టర్ పరిధిలో జైపూర్ శివారు, ఇందారం క్లస్టర్ పరిధిలో ఇందారం, టేకుమట్ల, షెట్‌పల్లి క్లస్టర్ పరిధిలో కుందారం, కిష్టాపూర్ క్లస్టర్ పరిధిలో వేలాల, పౌనూర్ శివారుల్లో డిజిటల్ క్రాఫ్ సర్వే పూర్తి చేయనున్నట్లు ఏడీ బానోత్ ప్రసాద్ తెలిపారు. గతంలో క్రాఫ్ బుకింగ్ యాప్ మాదిరిగా ముందస్తుగా గుర్తించిన సర్వే నెంబర్‌లలో పంటల సాగును అప్పటికప్పుడు ఆన్‌లైన్ విధానంలో అప్‌లోడ్ చేయడం జరుగుతుందన్నారు. డిజిటల్ క్రాఫ్ సర్వేతో యాప్‌లో అప్‌లోడ్ చేసిన సర్వే నెంబర్ ద్వారా నేరుగా పంట పొలాన్ని గుర్తిస్తామని తెలిపారు.

జన్నారంలో బంద్ సంపూర్ణం



నవతెలంగాణ-జన్నారం

కవ్వాల్‌లో వాహనాలపై విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మండలంలో అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ సంపూర్ణం అయింది. బంద్‌లో వ్యాపారులు స్వచ్ఛందంగా పాల్గొని దుకాణాలను మూసివేశారు. హోటళ్ల, కిరాణా, తదితర దుకాణాలు మూసివేశారు. ప్రభుత్వం స్పందించి అటవీ ఆంక్షలను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేశారు. ప్రధాన రహదారిపై ధర్నా చేయాలని వర్తక, వాణిజ్య వ్యాపారస్తులు, వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు భావించినప్పటికీ, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ధర్నాను విరమించుకున్నారు. అటవీ ఆంక్షలతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంక్షలు ఎత్తివేసి ఇక్కడి ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని, జిల్లా యంత్రాంగాన్ని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట ఎస్‌ఐలు రాజ వర్ధన్, కిరణ్ కుమార్, సతీశ్ సిబ్బందితో పహరాకాస్తు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎన్టీపీపీ మాదిరిగా ఎస్టీపీపీ కార్మికులకు అలవెన్సులు ఇవ్వాలి

నవతెలంగాణ-జైపూర్

జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులకు ఎన్టీపీపీ కార్మికులకు చెల్లిస్తున్న మాదిరిగా అలవెన్సులు చెల్లించాలని హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ కోరారు. ఈ మేరకు సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ నాయక్‌ను బుధవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో కలిశారు. అదేవిధంగా సింగరేణి దత్తత గ్రామాలకు అన్యాయం జరుగుతుందని, దత్తత గ్రామాలపై యాజమాన్యం దృష్టి సారించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారంలో యాజమాన్యం చొరవ చూపాలని లేని పక్షంలో కార్మికులు నిరవధిక సమ్మెకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ నాయులు ప్రదీప్‌రెడ్డి, సాయి కృష్ణ పాల్గొన్నారు.

గ్యారంటీల అమలుకు చలో హైదరాబాద్



నవతెలంగాణ-మంచిర్యాల

కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ఈ నెల 20న చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మార్క్స్ భవన్‌లో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, పోడు భూములకు పట్టాలు, రూ.4 వేల పింఛన్ ఇవ్వలేదని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో ధర్నా ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా, రైతు సంఘాల నాయకులు వేలాదిగా పాల్గొని విజవయంతం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో అరుణోదయ కళాకారునిగా పని చేసి అనివార్య కారణాల వల్ల వ్యక్తిగత జీవితం గడిపిన సునార్కర్ శంకర్‌ను సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ సెక్రటరియేట్ సభ్యులు టి.శ్రీనివాస్ కండువా కప్పి తిరిగి పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశంలో న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఏ లాల్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డి.బ్రహ్మానందం, తాళ్లపల్లి శ్రీనివాస్, ఎం జ్యోతి శ్రీకాంత్, జాఫర్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కేంద్రం ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం



నవతెలంగాణ-మంచిర్యాల

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందంటూ జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో కార్మిక సంఘాల నాయకులు బుధవారం నిరసన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ బడ్జెట్‌లో కార్మికులకు అన్యాయం జరిగిందని, సంపద సృష్టి కర్తలైన కార్మికుల ఆశలు ఆవిరయ్యాయన్నారు. 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, పలు కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నవేవీ పట్టించుకోకుండా లేబర్ కోడ్‌లను కొనసాగిస్తూ కార్పొరేట్ శక్తులకు బీజేపీ ప్రభుత్వం వత్తసు పలుకుతోందన్నారు. కార్మికుల జీతాలు, పెరిగిన నిత్యావసరాల ధరలు, రైతు చట్ట సవరణలపై ఆలోచించకుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని మండిపడ్డారు. అదాని అంబానీలకు వేల కోట్ల రుణమాఫీ చేసిన బీజేపీ ప్రభుత్వం ఇపుడు ప్రకటించిన బడ్జెట్‌లో కార్మికులకు ఒక్క రూపాయి వేతనం పెంచలేదన్నారు. కార్పొరేట్ శక్తులకు ఏజెంట్‌గా బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి, పెంచిన నిత్యావసర ధరలు ఉపసంహారించుకొని కార్మికులకు మౌలిక సదుపాయలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం, కలీందర్ ఖాన్, మిట్టపల్లి పౌలు, రాయమల్లు, మహేష్, ప్రకాష్, రాజేశం, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జన్నారం : సీఐటీయు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో చాలా అన్యాయం చేశారని సీఐటీయూ కన్వీనర్ అంబటి లక్ష్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న, సువర్ణ, ప్రమీల, లావణ్య చంద్రయ్య పాల్గొన్నారు.

తాండూర్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ శ్రామిక, ప్రజల వ్యతిరేకంగా ఉన్నదని సీఐటీయూ బెల్లంపల్లి మండల కన్వీనర్ చల్లూరి దేవదాస్ ఆధ్వర్యంలో బుధవారం బెల్లంపల్లి పట్టణంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి రాజమణి, అనురాధ, పద్మావతి, ముత్యాలు, అనంతలక్ష్మి, తిరుపతి, రవీందర్, శ్రీకాంత్, నిఖిల్, సాయి పాల్గొన్నారు.

స్వయం సహాయక సభ్యుల పురోగతిపై సమీక్ష



నవతెలంగాణ-జైపూర్

గ్రామ పంచాయతీల అభివృద్ధితో పాటు స్వయం సహాక సంఘాల సభ్యుల ఆర్థిక పురోగతిపై మిలటరీ ఇంజనీర్ అధికారుల బృందం సమీక్షించింది. మండల పరిధిలో గల వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులతో కలిసి బుధవారం ఇందారం గ్రామాన్ని సందర్శించిన అధికారుల బృందం గ్రామస్తులతో సమావేశమైంది. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణా కేంద్రం నుండి 2 నెలల శిక్షణ తరగతుల్లో భాగంగా 25 మంది మిలటరీ ఇంజనీర్ సర్వీసెస్ బృందం మంచిర్యాల జిలాల్లో పర్యటుస్తున్నారు. ఫిబ్రవరి 1న జిల్లాకు వచ్చిన అధికారుల బృందం ఈ నెల 8 వరకు గ్రామాల్లో తిరుగుతూ మేజర్ గ్రామ పంచాయతీల్లో నేరుగా గ్రామస్తులతో కలుస్తున్నారు. ఈ సందర్భంగా సంఘాల ఆధ్వర్యంలో వ్యక్తిగత ఆర్థిక పురోగాభివృద్ధిపై వ్యక్తిగత అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా కొనసాగుతున్న డ్రైనేజీలు, రోడ్డు నిర్మాణ పనులు, కాంపోస్టు ఎరువు తయారి విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామ పంచాయతీ పరిధి అంగన్‌వాడీ కేంద్రం, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. గ్రామ పంచాయతీని సందర్శించిన మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్ అధికారులు నతీష్‌రెడ్డి, ప్రభాకర్, ప్రశాంత్ త్రిపాటి, మితుల్ కుమార్, యశ్వంత్ కుమార్‌తో పాటు మరో 20 బృందం సభ్యులను ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ ఏడీ బానోత్ ప్రసాద్ స్థానిక ఎంపీడీఓ సత్యనారాయణ గౌడ్, ఎంపీఓ శ్రీపతి బాపురావు, ఏపీఓ బాలయ్య, ఐకేపీ ఏపీఎం రాజ్‌కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు సుమన్, సత్యనారాయణ, సురేష్ పాల్గొన్నారు.

జనజీవన స్రవంతిలో కలవాలి

- రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్



నవతెలంగాణ-తాండూర్

ప్రజా పోరుబాటాల పేరుతో కుటుంబాలకు దూరంగా ఉంటున్న మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ కోరారు. బుధవారం బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన జాడి పుష్ప, జాడి వెంకటి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి మంచిర్యాల జోన్లలో 17 మంది అగ్రనేతలు మావోయిస్టు పార్టీలో ఉన్నారని తెలిపారు. బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన జాడి పుష్ప, జాడి వెంకటి దంపతులు 25 సంవత్సరాల క్రితం మావోయిస్టు ఉద్యమంలోకి వెళ్లారని తెలిపారు. తెలిసి తెలియని వయసులో ప్రజా ఉద్యమాలకు ఆకర్షితులై ఉద్యమంలో చేరినట్లు వివరించారు. ప్రస్తుతం 17 మంది అగ్రనేతల కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలతో కలిసి ప్రభుత్వంతో పోరాడే హక్కు ప్రతి వ్యక్తి ఉందని తెలిపారు. అవివేకంతో అజ్ఞాతంలో ఉంటూ జట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. పోలీసులకు లొంగిపోతే వారికి వారి కుటుంబానికి భద్రత కల్పిస్తామన్నారు. బాధ్యత గల వ్యక్తులు లేదా మీడియా సంస్థల మధ్యవర్తిత్వంతో సరెండర్ కావాలని కోరారు. కుటుంబ సభ్యుల బాధలను తెలుసుకొని పుష్ప, వెంకటి జనజీవ స్రవంతిలో కలవాలని కోరారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలతో కుటుంబంతో జీవించడానికి తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలా ఆర్థికంగా చేయూతనిస్తామన్నారు. వారిపై ఉన్న రివార్డుతోపాటు ప్రభుత్వ పరంగా అనేక ఫలాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంచిరాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, బెల్లంపల్లి సీఐ అఫ్జలొద్దీన్ పాల్గొన్నారు.

రేబీస్ వ్యాధితో పశువుల ప్రాణాలకు ముప్పు

- వారంలో 6 పశువులు మృతి



నవతెలంగాణ-జైపూర్

పిచ్చి కుక్కల పుణ్యమా అని రేబీస్ వ్యాధి బారిన పడి పాడి పశువులు మృత్యువాత పడుతుండటం పశుపోషకులను ఆందోళనకు గురిచేస్తోంది. పిచ్చి కుక్కలు కరిచిన పశువులు రెబీస్ వ్యాధి సోకి ఊహించని విధంగా మృతి చెందుతున్నాయని బాధితులు పేర్కొంటున్నారు. రెబిస్ సోకిన పశువును కాపాడుకోవడం కోసం బాధిత రైతు రాపెల్లి శంకరయ్య బుధవారం గ్రామీణ పశు వైద్య శాలను ఆశ్రయించాడు. ఫోన్ సమాచారంతో కుందారం గ్రామానికి వచ్చిన వైద్యులు పశువును పరిక్షించారు. వ్యాధి సోకి గడిచిన వారం రోజుల్లో కుందారంలో 6 పశువులు మృతి చెందాయి. రాపెల్లి పెద్ద తిరుపతి, సంతోషం తిరుపతిరెడ్డి, నిమ్మల పోశం, రామటెంకి బాపు, రాపెల్లి చిన్న తిరుపతిలకు చెందిన పాడి పశువులు, దూడలు రెబీస్‌తో మృతి చెందినట్లు వాపోతున్నారు. రూ.60 నుంచి రూ.80 వేల ధర పలికే పశువులు వ్యాధితో మృతి చెందినట్లు బాధితులు వాపోతున్నారు. గ్రామంలోని పిచ్చి కుక్కలతో పశువుల ప్రాణాలకు, స్థానిక ప్రజలకు ప్రమాదం పరిణమించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిచ్చి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరుతున్నారు.

పశువులకాపరిపై దాడికి నిరసనగా ధర్నా

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని ఇందన్‌పల్లి గ్రామానికి చెందిన పశువులకాపరి మేత కోసం పశువులను అడవిలోకి తీసుకెళ్లగా అటవీ శాఖ అధికారిని పశుకాపరిపై చేయి చేసుకున్నారు. దీనికి నిరసనగా బుధవారం ఇందన్‌పల్లి అటవీశాఖ కార్యాలయం ఎదుట గ్రామస్తులు పశువులతో ధర్నా నిర్వహించారు. దాడికి పాల్పడిన అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు అటవీ శాఖ అధికారుల దౌర్జన్యాలు పెట్రేగిపోతున్నాయన్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రాజవర్ధన్ సంఘటన స్థలానికి చేరుకుని సముదాయించడంతో ధర్నా విరమించారు. ఈ విషయంపై ఇందన్‌పల్లి రేంజ్ అధికారి కారం శ్రీనివాస్‌ను వివరణ కోరగా పశువులను మేపడానికి ఇందన్‌పల్లి నార్త్ అడవుల్లో కంపార్ట్‌మెంట్ నెం. 238, 239, 240, 234, 235లలో దాదాపు 8 వేల ఎకరాలు ఉందని, కానీ వారు అందులోకి వెళ్ళకుండా పక్కనే ఉన్న కంపార్ట్‌మెంట్ నెం.178, 179లో తీసుకువెళ్లడంతో, తమ సిబ్బందికి వారిని ఇక్కడికి రావద్దని తెలుపగా సిబ్బందికి పశు కాపరికి మధ్య వాగ్వివాదం జరిగింది. కేటాయించిన కంపార్ట్‌మెంట్‌లలో పశువులను మేపుకోవాలని, గ్రాస్ ప్లాంట్‌లు పెంచుతున్న కంపార్ట్‌మెంట్‌లలోకి తీసుకెళ్తే శాఖ పరంగా చర్యలు తప్పవన్నారు.



జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



నవతెలంగాణ-మందమర్రి

మండలంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పట్టణ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కడారి శ్రీధర్ కోరారు. బుధవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయానికి విచ్చేసిన కలెక్టర్ కుమార్ దీపక్‌కు పట్టణానికి చెందిన పాత్రికేయులో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పత్రికలు, ఛానల్లో విలేకరులుగా ఉండి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని అన్నారు. ఇందులో ఎక్కువగా పేదలు ఉన్నారని, కనీసం సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉంటూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని ఇండ్ల స్థలాలు ఇస్తానని హామీ ఇచ్చిన సందర్భాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

అంబేద్కర్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-లక్షెట్టిపేట

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 2025 క్యాలెండర్‌ను బుధవారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ బలోపేతానికి కృషి చేస్తూ, సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నేరువాట్ల రాయాలింగు, కో-కన్వీనర్ కొల్లూరి రవికుమార్, జిల్లా కమిటీ సభ్యుడు అవునూరి వెంకటేష్, దర్శనాల నవీన్, కల్లెపల్లి విక్రం, అట్యాపురం ప్రశాంత్, ఆవుల సురేష్, నరేష్, మహేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు బుగ్గరాజుకు ఘన నివాళి



నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు అక్కెపల్లి బుగ్గరాజు ఇటీవల మృతి చెందడంతో రాజకీయ పార్టీలకు అతీతంగా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘన నివాళ్ల అర్పించారు. బుధవారం ఏర్పాటు చేసిన సంతాప సభ నిర్వహించారు. బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాజరై బుగ్గరాజు మతి పట్ల కన్నీటి పర్యంతమయ్యారు. బుగ్గ రాజు భార్య మాజీ ఎంపీటీసీ అక్కెపల్లి లక్ష్మీ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను చూసి ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. నీ కోసం మీ ఎమ్మెల్యే వచ్చాడని, బీఆర్ఎస్ నాయకుడు వచ్చారని లేవాలంటూ ఫోటో వద్ద కన్నీరు పెట్టారు. దీంతో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అప్పడికే కన్నీరు పెడుతుండగా భావోద్వేగానికి గురయ్యారు. ప్రజలకు బుగ్గరాజు సేవలను మర్వలేనివన్నారు. వారి కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, నాయకులు అగ్గి సత్తయ్య, రాంటెంకి వాసుదేవ్, మోటూరి వేణు, మాజీ ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, మాజీ సర్పంచ్ ఆడె బాదు, మాజీ ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, లంక లక్ష్మణ్, శేఖర్, చుక్క సదయ్య పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా పట్ల శ్రద్ధ వహించాలి

నవతెలంగాణ-తాండూర్

వేసవికాలం దృశ్య పంచాయతీ పరిధిలోని గ్రామాలకు తాగునీటి సరఫరా పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీఓ అనిల్ సూచించారు. బుధవారం ద్వారకాపూర్ గ్రామపంచాయతి లోని వసతి సౌకర్యాలను పరిశీలించారు. ఓవర్ హెడ్ ట్యాంకును, చేతి పంప్‌లను పరిశీలించారు. మిషన్ భగీరధ వాటర్ రిజిస్టర్‌లను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈ మనోహర్, పంచాయతీ కార్యదర్శి కార్తీక్ పాల్గొన్నారు.

గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ-జైపూర్

మందమర్రి మండలం బొక్కల గుట్ట గాంధారి మైసమ్మ జాతర పోస్టర్లను శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్‌తో కలిసి జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు బుధవారం ఆవిష్కరించారు. ఈ నెల 14 నుండి 16 వరకు నిర్వహించే గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరకు హాజరు కావాలని ఆదివాసీ నాయకపోడ్ సంఘం నాయకులు కోరారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎంపీడీఓ సత్యనారాయణ గౌడ్‌తో కలిసి జాతర పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ జైపూర్ మండల అధ్యక్షుడు పాత ప్రశాంత్, ఆదివాసీ యువజన జిల్లా నాయకులు భీముని సంజీవ్, పెద్దల తిరుపతి, బీస్కుల రవి, రామకృష్ణ పాల్గొన్నారు.

కరాటే క్రీడాకారుడుకి సన్మానం



నవ తెలంగాణ-మందమర్రి

పాత బస్టాండు ప్రాంతానికి చెందిన అంతర్జాతీయ కరాటే క్రీడాకారుడు పఠాన్ జమీల్ ఖాన్ ఇటీవల భారత క్రీడారత్న అవార్డు అందుకున్న సందర్భంగా పాత బస్టాండ్‌లోని చాయ్ హోటల్‌లో ఆయనను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోవాలని పాత బస్టాండ్ వర్తక వ్యాపార సంఘం అధ్యక్షుడు వడ్లకొండ కనకయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సామాజిక ఉద్యమకారుడు గుడికందుల రమేష్, వ్యాపార సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి జైన శ్రీధర్, నిజాం పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
ఆదిలాబాద్
గురువారం | ఫిబ్రవరి 06, 2025 | www.navatelangana.com

పరీక్షలు అంటే భయపడొద్దు

నవతెలంగాణ-కౌటాల



పరీక్షలు అంటే భయ పడొద్దని మండల విద్యాశాఖాధికారి గావుడె హనుమంతు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని సూచించారు. సమయ పాలన పాటించాలన్నారు. ఇష్టపడి కష్టంతో చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాంరావు, రమేష్ ఉన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్లను నియమించాలి

నవతెలంగాణ-నిర్మల్ టౌన్



మున్సిపల్ కార్యాలయంలో ఇన్ వర్డ్ సెక్షన్‌లో కంప్యూటర్లను ఆపరేటర్‌ను నియమించాలని డా ఏపీజే అబ్దుల్ కలామ్ విద్యా, సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మున్సిప్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కంప్యూటర్ ఆపరేటర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల్లో మార్పులు, చేర్పులు చేసి ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రజలకు ఎటువంటి ఆటంకం లేకుండా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందిచేందుకు సౌకర్యాలు కల్పించాలని కోఆరరు. ఈ కార్యక్రమంలో డా ఏపీజే అబ్దుల్ కలామ్ విద్యా, సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మహమ్మద్ అజహరుద్దీన్, కార్యవర్గ సభ్యులు అబ్దుల్ జావీద్ పాల్గొన్నారు.

కొత్త మండల కార్యాలయాలను ప్రారంభించిన కలెక్టర్



నవతెలంగాణ-జైనథ్

ప్రజల సౌలభ్యం కోసం ఇటీవల కొత్త మండలాలుగా ఏర్పడిన బోరజ్, సాత్నాలలో ఏర్పడిన విషయం తెలిసిందే. అయితే బుధవారం మండల కార్యాలయాలనుకలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. సాత్నాల, బోరజ్‌లో తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలను అధికారులు ప్రారంభించి మాట్లాడుతూ మొదటగా నూతనంగా ఏర్పడిన మండలాలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ప్రజల సౌలభ్యానికి మండలాల్లో కార్యాలయాలను ప్రారంభించామన్నారు. కార్యాలయంలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి ప్రజ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, అధికారులున్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ-బెజ్జూర్

మండల కేంద్రంలో బెజ్జూర్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు రాచ కొండ శ్రీవర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గణపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు కొండ్ర జగ్గాగౌడ్, చింతలమానేపల్లి మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య, బెజ్జూర్ సహకార సంఘం చైర్మన్ ఓం ప్రకాష్, మాజీ సర్పంచ్లు, విశ్వేశ్వర్, సుగుణ, మాజీ ఎంపీటీసీ నాయిని భాగ్య కాంగ్రెస్ నాయకులు ఉమా మహేష్, రాజ కొండకృష్ణ, సురేష్ గౌడ్, సుధాకర్ గౌడ్, బీజేపీ నాయకులు భాస్కర్ రాజు, బినికి శ్యాంసుందర్ పాల్గొన్నారు.

ఇద్దరు ఉపాధ్యాయులపై పోక్సో కేసు నమోదు

నవతెలంగాణ-నిర్మల్ రూరల్

నర్సాపూర్(జి) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయికిరణ్ బుధవారం తెలిపారు. జిల్లా చైల్డ్ వెల్ఫేర్ శాఖ అధికారి మురళి ఫిర్యాదు చేయడంతో ఉపాధ్యాయులు మోహన్‌రావ్, మనోహర్ రెడ్డిలపై కేసు నమోదు చేశామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

సోమినీ ఆశ్రమ పాఠశాల తనిఖీ

నవతెలంగాణ-బెజ్జూర్



మండలంలోని సోమీని ఆశ్రమ పాఠశాలను ఎంఈఓ డాక్టర్ సునీత బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలు, రిజిస్టర్, ఉపాధ్యాయుల రిజిస్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు మెరుగైన భోజనం అందించాలని సూచించారు. సోమీనీ ఆశ్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంద్రం భిక్షమయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

ఎమ్మెల్యే కృషితోనే రోడ్లు మంజూరు

నవతెలంగాణ-కౌటాల

ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు కృషితోనే రోడ్లు మంజూరయ్యాయని బీజేపీ మండల అధ్యక్షుడు కుంచాల విజయ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన పాటుపడుతున్నారన్నారు. కొంతమంది నాయకులు మాయమాటలు చెప్పి ఈ రోడ్లు తామే మంజూరు చేసామని ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. రాబోయే కాలంలో మరిన్ని నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఎమ్మెల్యే అభివృద్ధి చేస్తారన్నారు. ఆయనతో పాటు నాయకులు బూర్ల రవి, భూమద్య ఉన్నారు.

గెజిటెడ్ అధ్యాపకుల సంఘం డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

తెలంగాణ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం డైరీని స్థానికప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె సంగీత ఆవిష్కరించారు. బుధవారం కళాశాల ఆవరణలో ఆవిష్కరించి డైరీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జగ్రామ్ అంతర్వేది, రమాకాంత్ గౌడ్, ఆర్ సంతోష్ కుమార్, మంజుల, డీఎస్ చక్రవర్తి, అష్రఫ్ అలీ, శ్రీధర, శ్రావణి, జోత్స్న పాల్గొన్నారు.

బుద్ధ విహార్ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-సారంగాపూర్

మండల కేంద్రంలో బుద్ధ విహార్ నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. ముందుగా బౌద్ధ గురువు అశ్వంత్ జిత్ ప్రత్యేక పూజలు నిర్వహించి బుద్ధ విహార్ నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నక్క రాజన్న ప్రదీప్, ప్రవీణ్, అరుణ, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఒత్తిడికిలోను కాకుండా పరీక్షలు రాయాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్



విద్యార్థి దశలో మొట్టమొదటిసారి ఎదుర్కొంటున్న బోర్డు పరీక్షల నేపథ్యంలో 10వ తరగతి విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల రైతు వేదికలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖల వసతి గృహాల్లో 10వ తరగతి విద్యార్థులకు ఆ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారి సజీవన్ అధ్యక్షతన నిర్వహించిన ప్రేరణ శిక్షణ తరగతులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి అత్యుత్తమ ఫలితాలతో రాష్ట్రంలో జిల్లాను ముందంజలో ఉంచాలన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో 10వ తరగతి చాలా ముఖ్యమైనదని, విద్యార్థుల జీవితాలకు పునాది వంటిదని తెలిపారు. వార్షిక పరీక్షలకు ప్రణాళిక బద్ధంగా సన్నద్ధం కావాలని, ఎలాంటి ఒత్తిడి, అపోహలు లేకుండా ఏకాగ్రతతో చదవాలని సూచించారు. మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ వంటి సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అదనపు తరగతులు నిర్వహించి పరీక్షలకు సన్నద్ధం చేయాలని తెలిపారు. విద్యార్థులు వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సుందిళ్ల రమేష్, వసతి గృహ సంక్షేమ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

10న నులిపురుగుల దినోత్సవం



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఈ నెల 10న నిర్వహించే జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ నెల 17న మోప్ అప్ డే నిర్వహించి తప్పిపోయిన పిల్లలకు తిరిగి ఆల్బెండ జోల్ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమం పుర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు మండల, గ్రామ, వార్డు స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేసుకొని అర్హులైన పిల్లలకు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం టీబీ నిక్షయ్ శిబిర్‌పై సమీక్షిస్తూ జిల్లాలో వందరోజుల టీబి క్యాంపెనింగ్‌లో వల్నరబుల్ పాపులేషన్స్‌కి వాహనాల ద్వారా ఎక్స్ రే కు పంపాలన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ మల్వియా, డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా టీబీ నియంత్రణ అధికారి సుమలత, అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణలో మాలలకు అన్యాయం

నవతెలంగాణ-వాంకిడి



దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ నిర్వహించి మాలలకు తీరని అన్యాయం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు ఏకపక్ష న్యాయం చేసిందని, భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం, సిద్ధార్థ యువజన సంఘాల నాయకులు ఆరోపించారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు నిరసనగా మండలకేంద్రంలోని జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్‌ను రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం కృషి చేసిన మాలలకు మాత్రం తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. మాలలకు జరిగిన అన్యాయానికి బదులు తీసుకొని రానున్న ఎన్నికల్లో మాలల తడాఖా చూపిస్తామన్నారు. మాలలు ఐక్యంగా ఉండి కాంగ్రెస్‌కు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్‌ల వర్గీకరణ నిర్వహిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు మహాల్కార్ అశోక్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్, ఉపాధ్యక్షుడు దుర్గం హంసరాజ్, సమాజ అధ్యక్షుడు మహాత్మా రాజేంద్రప్రసాద్, జాడే పాండూజీ, అంబేద్కర్ సంఘం నాయకులు దుర్గం పెంటు, ఉప్రే రోషన్, మహాల్కార్ అరుణ్, రాంటెంకి ప్రతాప్ పాల్గొన్నారు.

బోథ్ : మండల కేంద్రంలో బుధవారం మాల మహార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు వ్యతిరేకంగా బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎల్కరాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగబద్ధంగా చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. రాజ్యాంగం ప్రకారం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టి వర్గీకరణ చేయాలని కోరారు. ప్రవేశపెట్టినటువంటి వర్గీకరణ బిల్లు పత్రాలను దగ్ధం చేసి మాల మహా సంక్షేమ సంఘం తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహర్ సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీ మునేశ్వర్ సోమన్న, ఉపాధ్యక్షుడు సందీప్, కోశాధికారి బోడ లక్ష్మణ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సురేందర్, ఉపాధ్యక్షుడు ఊశన్న, సొనాల గ్రామ కమిటీ కార్యదర్శి అమృత్‌రావ్ పాటీల్, కనుగుట్ట గ్రామ కమిటీ అధ్యక్షుడు కొటాటి స్వామి పాల్గొన్నారు.

సవరించిన కార్మిక చట్టాలను రద్దు చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కేంద్ర ప్రభుత్వం సవరించిన కార్మిక చట్టాలను రద్దు చేయాలని, కార్మికులకు అనుకూలంగా చట్టాలను తయారు చేయాలని ఎస్‌డబ్ల్యూఎఫ్, ఎస్‌డబ్ల్యూ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ఎదుట తెల్లవారుజామున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. ఒకపక్క పని గంటలు పెంచి ఆర్థిక ప్రయోజనాలు తగ్గించి యాజమాన్యాలు కార్మికుల కట్టు బానిసలుగా తయారు చేస్తుంటే ప్రభుత్వం వారికి వత్తాసు పలుకుతూ అనుకూలంగా చట్టాలు తయారు చేయడం సరికాదన్నారు. కార్మికులు కన్నెర చేస్తే గద్దె దిగి పోవాల్సి వచ్చిందని మరి ఎరికోరి తెచ్చుకున్న ఈ ప్రభుత్వమైనా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, సంఘాల కార్యకలపాలను అనుమతించాలని, ఆర్థిక ప్రయోజనాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి మిట్ట పెల్లి భీమ్ రావ్, రీజియన్ అధ్యక్షుడు సర్పె భీమ్ రావ్, డిపో కార్యదర్శి ముత్యాల అంశాన్న, డి.రమేష్, మనోహర్ ఉన్నారు.

కళాకారుల సమ్మేళనం విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఈనెల 11న నిర్మల్ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కళాకారుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ గాయకుడు ఇర్ఫాన్, జిల్లా నిరుద్యోగ కళాకారుల సంఘం అధ్యక్షురాలు సంధ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని కోట్నాక భీంమావు చిల్డ్రన్ పార్క్‌లో కళాకారుల సమ్మేళనానికి సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కళలు సాహితీ కవులు, కళాకారుల సమ్మేళనం 12వ వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ కళోత్సవ అవార్డులు ప్రధాన జరుగుతుందని, అలాగే కవులు కళాకారుల ఆట, పాట, మాట ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావ్, స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో పాటు తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డా. వెన్నెల గద్దర్‌తో పాటు రాష్ట్రంలోని ప్రముఖ కవులు, గాయకులు, వాగ్గేయకారులు హాజరుకానున్నట్లు వివరించారు. జిల్లాలోని కవులు కళాకారులు, సాహితీ వేత్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కళాకారులు, డొంగ్రి సంతోష్, పెందుర్ (రేలా) ఆనంద్, ప్రభాకర్, సమ్మక్క, కార్తీక్ పాల్గొన్నారు.

సైన్స్ కళాశాలలో జాబ్ మేళాకు స్పందన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో బుధవారం టీఎస్‌కేసీ (తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్) ఆధ్వర్యంలో టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) వారి సౌజన్యంతో నిర్వహించిన జాబ్ మేళాను స్పందన లభించింది. ఈ జాబ్ మేళాలో హెచ్‌ఈటీ, ఈఆర్ఓ లాబొరేటరీస్‌లో ఫార్మాస్యూటికల్ ప్రొడక్షన్‌లో పోస్టులకు 35 మంది అభ్యర్థులు హాజరవ్వగా, 6 గురు అభ్యర్థులను ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.సంగీత తెలిపారు. విద్యార్థులు తమకు నచ్చిన రంగంలో నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రయివేట్‌లో వచ్చే అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఐ శ్రావణి, కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధి విజయ్, టీఎస్ కేసీ మెంటార్ ఎండి. ఇమ్రాన్ అలీ పాల్గొన్నారు.

కుమురంభీం కాలనీ వాసులకు సౌకర్యాలు కల్పించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మావల శివారంలోని సర్వే నంబర్ 170 పరిధిలో గల కుమురంభీం కాలనీ వాసులకు సౌకర్యాలు కల్పించాలని తుడుం దెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ గోడం గణేష్ డిమాండ్ చేశారు. బుధవారం కాలనీ నుంచి హెడ్ పోస్ట్ ఆఫీసు వరకు పాదయాత్ర నిర్వహించారు. ఇక్కడి నుంచి ప్రెసిడెండ్ ఆఫ్ ఇండియా, ప్రధాన మంత్రి, ఎస్టీ కమిషన్, తెలంగాణ గవర్నర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, తెలంగాణ సీఎంకు పోస్టు కార్డులను వేశారు. సమస్యలను విన్నవిస్తు పరిష్కరించేల చూడాలని కార్డు ద్వారా పంపించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ గోడం గణేష్ మాట్లాడుతూ అడవి బిడ్డలు పట్టణంలో ఆవాసం ఏర్పాటు చేసుకున్నారన్నారు. కానీ పాలకులు, అధికారులు వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. గుడిసెలు వేసుకొని ఉంటున్న తమను పట్టించుకోవడం లేదన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం కుమురంభీం కాలనీలో నివాసం ఉంటున్న ఆదివాసులకు ఇండ్ల పట్టాలతో పాటు రోడ్డు, విద్యుత్, విద్య, తాగు నీరు లాంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వెట్టి మనోజ్, దాదిరావు, సుబన్, రేణుక, వరుణ్, ఇంద్ర, సంతోష్, భజంగ్ రావు ఉన్నారు.

కడ్తాల్ వై జంక్షన్ వద్ద రక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-నిర్మల్ రూరల్

సోన్ మండలం కడ్తాల్ వై జంక్షన్ వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని గంజాల్ మాజీ సర్పంచ్ లావణ్య నవీన్, మాజీ ఉపసర్పంచ్ గంగయ్య, మాజీ ఎంపీటీసీ లింగవ్వ శ్రీనివాస్ అన్నారు. బుధవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. జంక్షన్ వద్ద రక్షణ చర్యలు లేకపోవడంతో వాహన చోదకులు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. వెంటనే అక్కడ రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

నవ తెలంగాణ-నేరడిగొండ

మండలంలోని బుగ్గారం(బి) గ్రామంలో భీమన్న జాతర సందర్భంగా, క్రికెట్ పోటీలను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించాలని కోరారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడాకారుల కోరిక మేరకు కొద్ది సేపు బ్యాటింగ్ చేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆడే వసంతరావు బోథ్ వ్యవసాయ శాఖ అధ్యక్షుడు బొడ్డు గంగారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు హెమ్లు నాయక్, ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, పాల శంకర్, నారాయణరెడ్డి, కపిల్ పాల్గొన్నారు.

మేడిగూడ పాఠశాలకు టీవీ వితరణ

నవతెలంగాణ-జైనథ్

సాత్నల మండలంలోని మేడిగూడ రోడ్ ప్రాథమిక పాఠశాలకు గుండోజి శ్రావణి రాకేష్ దంపతులు ఆండ్రాయిడ్ టీవీని ఉచితంగా ఎంఈఓ గంగుల శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గంగుల శ్రీనివాస్ మాట్లాడుతు గుండోజి శ్రావణి రాకేష్ దంపతులు వారి కుమారులు నివేద్, ధృవల పుట్టినరోజు సందర్భంగా టీవీని విద్యార్థుల కోసం అందజేయడం అభినందనీయం అని అన్నారు. గతం పని చేసిన పాఠశాలలో కూడా వారి పిల్లల ప్రతి పుట్టినరోజుల సందర్భంగా వారు విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలలకు రూ.10,000 ఆర్థిక సాయం అందజేయడం వారికి ప్రభుత్వ పాఠశాలపై ఉన్న అభిమానాన్ని, చాటుతుందాని కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు గుండోజి శ్రావణి రాకేష్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడిగూడ కెనాల్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సంజీవ్‌రెడ్డి, మేడిగూడ రోడ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యవాన్ చిక్టే, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ సుజాత, మాజీ విద్యాకమిటి చైర్మన్ పోలవేణి అడేల్లు, ఉపాధ్యాయులు ప్రకాష్, లేనిన్ బాబు, భూమన్న, సంతోష్ గ్రామస్తులు రాజారెడ్డి, ముక్త్యర్ హూసేన్ పాల్గొన్నారు.

గర్భిణులు జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-నార్నూర్

గర్భిణులు, చిన్నారులు ఎండాకాలంలో జాగ్రతలు తీసుకోవాలని సూపర్‌వైజర్ చౌహాన్ చరణ్ దాస్ సూచించారు. బుదవారం చోర్గాన్ గ్రామపంచాయితీ పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్న పిల్లలు, గర్భిణులకు ఎండాకాలంలో పాటించే జాగ్రత్తపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సీసీ సత్యషీలా, అంగన్‌వాడీ టీచర్ సీత బాయి, గిరిజ బాయి, ఆశా పారు బాయి, సంగీత ఉన్నారు.